రాగం: అమృతవర్షిణి

తాళం: ఆది

అన్ని మంత్రములు నిందే యావహించెను
వెన్నెతో నాకు గలిగె వేంకటేశుమంత్రము

1. నారదుడు జపియించె నారాయణమంత్రము
చేరె ప్రహ్లాదుడు నారసింహమంత్రము
కోరి విభీషణుడు చేకొనె రామమంత్రము
వేరె నాకుగలిగె వేంకటేశుమంత్రము

2. ఇన్ని మంత్రములకెల్ల ఇందిరానాధుడే గురి
పన్నినదిదియే పరబ్రహ్మమంత్రము
నన్నుగావ కలిగెబో నాకు గురుడియ్యగాను
వెన్నెలవంటిది శ్రీవేంకటేశుమంత్రము